ప్రజాశక్తి

శనివారం 12 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







మద్యం కిక్కు

- 236 దుకాణాలకు 8,574 దరఖాస్తులు
- ప్రభుత్వానికి రూ.171.48 కోట్ల ఆదాయం
- 14న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రయివేటు మద్యం దుకాణాలకు శుక్రవారం దరఖాస్తు ప్రక్రియ పూర్తయింది. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మద్యం దుఖాణాలకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. కృష్ణాజిల్లాలో 123 దుకాణాలకు 2,810, ఎన్‌టిఆర్ జిల్లాలో 113 దుకాణాలకు రాష్ట్రంలోనే అత్యధికంగా 5,764 దరఖాస్తులొచ్చాయి. ఒక్కో దుకాణ దరఖాస్తుకు రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ ఫీజును దరఖాస్తుదారులు



చెల్లించారు. కృష్ణాలో 2,810 దరఖాస్తులకు రూ.56.20 కోట్లు, ఎన్‌టిఆర్‌లో 5,764 దరఖాస్తులకు రూ.115.28 కోట్ల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. రెండు జిల్లాల్లో 236 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ దుకాణాలకు మొత్తం 8,574 దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా మొత్తం రూ.171.48 కోట్ల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. ఈనెల 14న లాటరీ ద్వారా షాపులను కేటాయిస్తారు. కృష్ణాజిల్లాలో జిల్లా కేంద్రమైన మచిలీపట్నం హిందూ కళాశాల పిజి కేంద్రంలో, ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్ఎంసి ఆడిటోరియంలో ఆయా జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో లాటరీ (మిగతా 2లో)



నేటితో దసరా మహోత్సవాలు ముగింపు



తెప్పోత్సవం రద్దు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడలో ఈనెల 3వ తేదీ నుండి జరుగుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. చివరి రోజు విజయదశమి నాడు శ్రీరాజరాజేశ్వరీ దేవిగా దుర్గమ్మను అలంకరిస్తారు. ఉదయం 10 గంటల నుండి ఆలయలో జరిగే పూర్ణాహుతితో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అధికారికంగా ముగుస్తాయి.

తెప్పోత్సవానికి బ్రేక్

ప్రతి సంవత్సరం దసరా చివరి రోజున జరిగే తెప్పోత్సవానికి ఈసారి బ్రేక్ పడింది. కష్ణానదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం, ప్రకాశం బ్యారేజి ఎగువ నుంచి సుమారు 40 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో నదీ విహారం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

ఉత్సవాల ముగింపులో భాగంగా శ్రీగంగా సమేత శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంలో ఉంచి మూడుసార్లు జలవిహారం చేయించడం ఆనవాయితీ. అందుకు అనుగుణంగా దేవాదాయ, జలవనరుల శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. అయితే వరద కారణంగా తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. దుర్గమ్మ మాలను ధరించిన భవానీలు విజయదశమి పండుగ పూర్తయిన తర్వాత మరో రెండు రోజులు 13, 14 తేదీల్లో దుర్గమ్మ దర్శనానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన భవానీలు వస్తారని ఆలయ అధికారులు తెలిపారు.









మృతుడు ఎబునైజర్; చొక్కాలేకుండా స్టేషన్లో తిరుగుతున్న నిందితుడు

రైల్వే లోకో పైలెట్ హత్యపై సమగ్ర విచారణ

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్

గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను అరికట్టాలి

ప్రజాశక్తి - విజయవాడ : విధి నిర్వహణలో ఉన్న రైల్వేలోకో షట్టింగ్ పైలెట్ ఎబునైజర్ హత్యపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. నగరంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లపై పోలీసులు నిఘా పెంచి వారిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం రాత్రి జరిగిన ఈ ఘటనపై రైల్వే పోలీసులు, అధికార యంత్రాంగం సమగ్రంగా విచారణ చేసి నిందితుడి కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు రైల్వే శాఖ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజునే నగరంలో అనేక ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవిధంగా దాడులకు పాల్పడటం అనేక అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. వీటిమీద కూడా పోలీసు యంత్రాంగం విచారణ జరపాలని కోరారు. నగరంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, రైల్వేస్టేషన్, గాంధీనగర్, రాజరాజేశ్వరిపేట, హనుమాన్‌పేట ప్రాంతాల్లో ప్రజలు ఒంటరిగా వెళ్లడానికి భయపడేవిధంగా అల్లరి మూకలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. డబ్బుకోసం దాడులు చేయడం, అత్యాచారాలకు పాల్పడటం, అవసరమైతే హత్యలు చేయడానికి కూడా ఈ మూకలు వెనుకంజ వేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇటువంటి అనుభవాలు నగరంలో ఉన్నాయన్నారు మరోవైపు రైల్వే శాఖ పొదుపుచర్యల పేరుతో కార్మికుల రవాణా వాహనాలు తొలగించిందని, రైల్వే పోలీసుల నిఘా తగ్గించిందని, నిజాం గేటు, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో రైల్వే, నగర పోలీసుల నిఘా తగ్గిందని పేర్కొన్నారు. దీనివల్ల అరాచక మూకలకు అడ్డుఅదుపు లేకుండాపోయిందని తెలిపారు. దీనివల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వద్ధులు భయభ్రాంతులవుతున్నారని తెలిపారు.

నిందితుడి కోసం పోలీసుల గాలిపుం

లోకో పైలెట్‌ను హత్య చేసిన నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. సిసి కెమెరాల విజువల్స్ ఆధారంగా నిందితుడు ఒంటిపై చొక్కా లేకుండా సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. అతని ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఎంఎల్‌సి ఓట్ల నమోదుపై అవగాహన

ప్రజాశక్తి - గొల్లపూడి

విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి దత్త సాయి కళ్యాణ మండపంలో తెలుగుదేశం కూటమి నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఉమ్మడి కష్ణ – గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఓట్ల నమోదుపై అవగానా కార్యక్రమం నిర్వహించారు. కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని ఆకాంక్షిస్తూ జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఆలపాటి విజయానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈసమావేశంలో టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఎంఎల్‌సి అశోక్ బాబు, టిడిపి రాష్ట్ర కార్య దర్శి జంపాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్



ఆయుధ పూజ చేస్తున్న సిపి రాజశేఖరబాబు

సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయంలో ఆయుధ పూజ

ప్రజాశక్తి - విజయవాడ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లు, అన్ని విభాగాలలో ఆయుధాలకు పూజలు నిర్వహించారు. అలాగే విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ కార్యాలయంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు దంపతుల ఆధ్వర్యంలో ఆయుధాలకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎబిటిఎస్. ఉదయరాణి, ఎఆర్ ఎసిపిలు డి.ప్రసాద్, కష్ణంరాజు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక మార్పుకు లోక్ నాయక్ కృషి

ప్రజాశక్తి - విజయవాడ : స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలపై అకుంఠిత దీక్షతో పోరాటం సాగించిన లోక్ నాయక్ జయ ప్రకాష్ నారాయణను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సెంట్రల్ నియోజక వర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచించారు. లోక్ నాయక్ 122 వ జయంతి సందర్భంగా నగరంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రం ఎదురుగా పార్క్‌లో ఉన్న విగ్రహం వద్ద సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ బొండా ఉమా పాల్గొన్నారు. లోక్ నాయక్, రామ్ మనోహర్ లోహియా, స్మారక కమిటీ అధ్యక్షులు ఉడా మాజీ చైర్మన్ తూమాటి ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 86 OF 2022

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira, Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.

...DISPUTANT

VERSUS

Mr. Kota Nagaraju, & 11 Others

To

Opponent No.2. Mutteboina Satheesh, S/O. Muthesham, Age: 34 years, R/O.H.No.10-118, Azad Road, Madhira Town & Mandal, Khammam District.

Opponent No.4. Darisetti Satthi Babu, S/O. Bathakaiah, Age: 35 years, C/O. M/S. Kapil Chits(Kosta) Pvt Ltd., R/O. H.No.1-7, R.V. Complex, Madhira Town & Mandal, Khammam District.

Opponent No.6. Kore Krishna Rao, S/O. Ramaiah, Age: 42 years, Occ:Police Constable- 877,R/O. H.No.1-122, Gannavaram Village, Wyra Mandal, Khammam District.

Opponent No.7. Baluguri Appaiah, S/O. Appaiah, Age: 42 years, OCC:TRAKMNTR-IV, R/O.H.No.1-107/1, Rajeev Nagar, Madhira Town & Mandal, Khammam District.

Opponent No.8. Vennepusa Venkata Narsi Reddy, S/O. Pedda Pulla Reddy, Age: 42 years,OCC: Prop of Sathya Sri Motors, R/O. H.No.2-242, Sathyalapadu Village, Gampalgudem Mandal, Krishna Dist.

Opponent No.9. Gaddala Nagaraju, S/O. Venkatesh, Age: 33 years, R/O.H.No.1-33, Chinthalanarva Village & Post, Gampalagudem Mandal, Krishna District.

Opponent No.10. Kota Moshe, S/O. Ramaiah, Age: 71 years, R/O. H.No.1-85, Nakkala Garuvu Village & Post, Madhira Mandal, Khammam District.

Opponent No.11. Polimera Jeevan, S/O. Yohan, Age: 40 years, R/O. H.No.13-53, Kummari Bazar, Penuganchiprolu Town & Mandal, Krishna District.

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 2,64,071/- gainst you and others and where as the above Arbitration/ Dispute is posted to **12-11-2024** for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

IN THE COURT OF THE V ADDITIONAL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
O.S.No.1145/2024

Between:

1. Jonnalagadda Roja, D/o. Naga Bhushana Rao, Hindu, aged about 37 years, House wife & properties, resident of D.No.1-602-18, RTC Colony, Gudivada, Krishna Dist.
2. Paleti Aruna Kumari, W/o. Paleti venkata Siva Subrahmanyeswara Rao, Hindu, aged about 46 years, House wife & properties, resident of Peda Yerukapadu of Gudivada in Krishna District.

... Plaintiffs

AND

D2. Ayyapu Srikrishna Sudhi, S/o. Ajad @ Mohan Kumar, Hindu, aged about 40 years, Purohith, Resident of Banjarahills, Hyderabad.

D4. Jasti Sai Babu, S/o. Late Chalapathi Rao, Hindu, aged about 59 years, Business, Resident of Door.No.5-2-232/B, Santhi Nagar, Khammam.

D5. Jasti Srinivasa Rao, S/o. Late Chalapathi Rao, Hindu, aged about 56 years, Business, Resident of Kondapalli Village of Ibrahimpatnam Mandal.

D6. Kolusu Nithin Krishnna, S/o. Pardha Saradhi, Hindu, aged about 27 years, Resident of Plot No.13, 301, Swarna Palace, Sri Nagar Colony, Hyderabad.

.... Defendants

పై నెంబరు కేసులో ప్రతివాదులు హాజరు నిమిత్తం ది.29-10-2024నకు వాయిదా అయివున్నది. కావున పైన తెలిపిన ప్రతివాదులు అందరూ పైన తెలిపిన వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసి యున్నది. లేనియెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానించగలరు.

వాయిదా తేది: 29-10-2024

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

Bade Venkata Seshagiri Rao
Rayapudi Venugopala Rao
Advocates
Avanigadda. Cell: 9948241419

IN THE COURT OF THE V ADDITIONAL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
I.A.No.254/2023 in O.S.No.1145/2024

Between:

1. Jonnalagadda Roja, D/o. Naga Bhushana Rao, Hindu, aged about 37 years, House wife & properties, resident of D.No.1-602-18, RTC Colony, Gudivada, Krishna Dist.
2. Paleti Aruna Kumari, W/o. Paleti venkata Siva Subrahmanyeswara Rao, Hindu, aged about 46 years, House wife & properties, resident of Peda Yerukapadu of Gudivada in Krishna District.

... Petitioners/Plaintiffs

AND

D2. Ayyapu Srikrishna Sudhi, S/o. Ajad @ Mohan Kumar, Hindu, aged about 40 years, Purohith, Resident of Banjarahills, Hyderabad.

D3. Ayyapu Sujana Sarathi S/o. Ajad @ Mohan Kumar, Hindu, aged about 38 years, Business, Resident of Near RTC Bus Stand, Mylavaram Village of Mylavaram Mandal.

D4. Jasti Sai Babu, S/o. Late Chalapathi Rao, Hindu, aged about 59 years, Business, Resident of Door.No.5-2-232/B, Santhi Nagar, Khammam.

D5. Jasti Srinivasa Rao, S/o. Late Chalapathi Rao, Hindu, aged about 56 years, Business, Resident of Kondapalli Village of Ibrahimpatnam Mandal.

D6. Kolusu Nithin Krishnna, S/o. Pardha Saradhi, Hindu, aged about 27 years, Resident of Plot No.13, 301, Swarna Palace, Sri Nagar Colony, Hyderabad.

... Respondents/Defendants

పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ / ప్రతివాదులు హాజరు నిమిత్తం ది.29-10-2024నకు వాయిదా అయివున్నది. కావున పైన తెలిపిన రెస్పాండెంట్స్ / ప్రతివాదులు అందరూ పైన తెలిపిన వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసియున్నది. లేనియెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానించగలరు.

వాయిదా తేది: 29-10-2024

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

Bade Venkata Seshagiri Rao
Rayapudi Venugopala Rao
Advocates
Avanigadda. Cell: 9948241419

మద్యం 'కిక్కు'

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తారు. ఒక్కో దుకాణానికి ముగ్గురిని లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. లాటరీలో కేటాయించబడిన షాపుకు దరఖాస్తుదారుడు మొదటి కిస్తీని వెంటనే చెల్లించాలి. మరో కిస్తీకి బ్యాంకు ష్యూరిటీ ఇవ్వాలి. లాటరీలో మొదటి దరఖాస్తుదారుడు నిర్ధేశించిన కిస్తీలు చెల్లించలేకపోతే రెండు, మూడు దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తారు. లాటరీలో దుకాణాలు కేటాయించబడిన వారు ఈనెల 16వ తేదీ నుంచి మద్యం దుకాణాలు నడుపుకోవచ్చు.

16 కేంద్రాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

సెప్టెంబరు 30న మద్యం దుకాణాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కృష్ణాలో ఎనిమిది, ఎన్‌టిఆర్‌లో ఎనిమిది కేంద్రాల్లో నేరుగా దరఖాస్తులు స్వీకరించారు.

కృష్ణాజిల్లా గన్నవరంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో దుకాణాలకు దరఖాస్తులు వేయకుండా కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేశారు. దీనిపై వ్యతిరేకత రావడంతో ఎక్సయిజ్, పోలీసు అధికారులు రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ఇక్కడ దరఖాస్తుల సంఖ్య పెరిగింది.

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक ! **punjab national bank** ...the name you can BANK upon !

6-1128/A, Voruganti Complex, Opp Market Yard, Kodad Road, Jaggaiahpet, NTR District, AP 521175
Office Tel: 08654-223933 mail id: bo933800@pnb.co.in

AUCTION-NOTICE

That the below mentioned Borrower/s had availed gold loan facility against security of the gold ornaments/items as specified below. The Borrower/s defaulted in due repayment of installments and outstanding dues and as a result of which the bank was constrained to issue notices calling upon the Borrower/s to repay the outstanding amounts. However, the Borrower/s has failed to repay/clear his outstanding dues thereby compelling the Bank to auction the Gold ornaments pledged in favour of the Bank.

The auction of the below mentioned gold ornaments would be held on 16-10-2024 at Punjab National Bank, Jaggaiahpet Branch, Time: 11:00 AM.

Loan A/c Number	Borrower Name	Loan Amount	Branch Name	Gross Wt	Auction Date
933800PA00001948	Kanjula Narendra Reddy	1,05,000	Jaggaiahpet	24.900	16-10-2024

Bidders are requested to submit a copy of their photo identity, signature and address proof along with their original for verification together with recent photograph on the day of auction. The Bank reserves the right to change the venue/date/time of auction or cancel the auction without any notice to bidders.

The cost of auction process will be debited to the customer account. Bank reserves the right to recover the balance amount from the customer if the bid amount is insufficient to meet the payoff amount of the account.

For any further details regarding the terms and conditions of the auction, you are required to contact the below mentioned person.

Punjab National Bank, Jaggaiahpet Branch -Ph: 9100357509

దసరా బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దసరా చివరి రోజు కావడంతో పట్టణంలోని శక్తి పటాలు ఊరేగింపు జరుపుకోవడం అనవాయితీ. అయితే ఆ శక్తి పటాలు అన్నీ ఊరేగింపుగా కోనేరు సెంటర్ కు చేరుకునే ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ .ఆర్.గంగాధరరావు, ఏ ఆర్ ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్ వి డి ప్రసాద్ , బందరు డిఎస్‌పి అబ్దుల్ సుభాన్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. దసర చివరి రోజు షుమారు 300 మందితో బందోబస్తు ఏర్పాటు చెయ్యాలన్నారు. ప్రధాన కూడళ్ళు, కోనేరు సెంటర్ వద్ద పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.కార్నర్, ముఖ్యమైన ప్రాంతాలలో బారికేట్లు ఏర్పాట్లు చెయ్యాలని,గుంపులుగా చేరిన జన సమూహాన్ని కంట్రోల్ చేయడానికి, ఏ ఆర్ సిబ్బంది, వజ్ర వాహనం ఏర్పాటు చెయ్యాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా డైవర్షన్ ఏర్పాటు చేయాలని,గొడవలు, అల్లర్లు సష్టించే వారిని ముందుగా గుర్తించేందుకు డ్రోన్ కెమెరా, బాడీవార్మ్ కెమెరా, వీడియో కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శక్తి పటాలు పోలీసు వారు నిర్దేశించిన సమయంలోపే కోనేరు సెంటర్ కు చేరుకుని వారి వారి స్థానాలకు వెళ్లాలన్నారు. పోలీసు వారు నిర్దేశించిన నియమ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కాబట్టి పోలీస్ వారి సూచనలు పరిగణలోనికి తీసుకొని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో విజయదశమి పర్వదినాన్ని జరుపుకోవాలని సూచించారు.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, తదితరులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తెలుగురావుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విజయవాడకు చెందినసెంటిని హాస్పిటల్, బేతాని చర్చ్ తెలుగురావుపాలెం సౌజన్యంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్, కంటి సంబంధించిన సమస్యలను, గుండెకు సంబంధించి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. 150 మంది పేషెంట్లను పరీక్షించిన వైదులు వారిలో 18 మందికి విజయవాడలో కంటి ఆసుపత్రి లో ఆపరేషన్లు సోమవారం చేయడానికి సిపారసు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, బేతని చర్చ్ పాస్టర్లు ఎర్రగుంట ప్రసాదరావు, ఎర్రగుంట మధు, డాక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మండలి వెంకట్రాం

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ పల్లిపాలెంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల ప్రమాదాన్ని గురై ఇంటివద్ద కోలుకుంటున్నా తమ్ము సుబ్రహ్మణ్యం పరామర్శించారు. ఆ కార్యక్రమంలో ఈయన వెంట జనసేన అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, జనసేన టిడిపి పార్టీల నాయకులు చెన్ను గాంధీ, భోగాది నాగమల్లేశ్వరరావు, నాగిడి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు

వృత్తి విద్యాకోర్సులతో ఉపాధి అవకాశాలు



శిక్షణ పొందుతున్న పదవ తరగతి విద్యార్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా ఇచ్చిన వృత్తి విద్యా కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిగింది. సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు వివిధ బైక్ షోరూంలో నైపుణ్యాల శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిసిడిఓ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ సాధారణ విద్యతో పాటు వత్తివిద్య కోర్సులపై అవగాహన నైపుణ్యం పెంపొందిం చుకోవడం వల్ల అతి త్వరగా ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేషనల్ కోర్సులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్టు యువ తను ఒకేషనల్ కోర్సుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కోఆర్డినేటర్ రవికాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ రామయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి ఫొటోథెరపిమిషన్ అందజేత



ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని సిలికానాంధ్ర సంజీవని సాయి ఆరోగ్య వైద్యాలయానికి పెనుముత్సకు చెందిన హాస్పిటల్ సలహామండలి సభ్యులు యార్లగడ్డ సుభాష్ చంద్ర బోస్ - వెంకట అన్నపూర్ణ దంపతులు 60 వేల ఖరీదు గల ఫొటో థెరపిమిషన్‌ను హాస్పిటల్ ఎఒ హనుమకుమార్, మెడికల్ డైరెక్టర్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పరసురామ్‌కి అందజేశారు. ఈ మిషన్ అప్పుడే జన్మించిన పిల్లలుకు కామెర్లు వచ్చిన యెడల ఈ ఫొటో థెరపి మిషన్ ద్వారా కంట్రోల్ చేయడానికి బాగా ఉపయోగ^పడుతుంది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సలహామండలి కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సభ్యులు పామర్తి శివకుమార్, పిన్నమనేని గోపాలకష్ణ, కోనేరు లక్ష్మణ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

295 మద్యం టెండర్లు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం డివిజన్లో మద్యం టెండర్లకు 295 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 11వ తేదీ వరకు టెండర్లు స్వీకరించారు. గన్నవరం మండలంలో 9 షాపులకు 209, ఉంగుటూరు మండలంలో ఐదు షాపులకు 43, బాపులపాడు మండలం లో తొమ్మిది షాపులకు 43 దరఖాస్తులు వచ్చాయి. మొదటి మూడు రోజులు టెండర్లు వేయకుండా తెలుగు యువత నాయకులు అడ్డుకోవడంతో రగడ చోటు చేసుకుంది. ముస్తాబాద్ కు చెందిన టిడిపి నాయకుడు ఈశ్వరరావు టెండర్ వేయడానికి రాగా తెలుగు యువత నాయకుడు నరేష్ దాడి చేసి కొట్టిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సీరియస్‌గా తీసుకోవడంతో తెలుగు యువత నాయకులు టెండర్లను అడ్డుకోవడం మానేశారు. గతంలో ఇదే షాపులకు 300 పైగా టెండర్లు వచ్చాయి. ఈసారి 295 వచ్చాయి.

ఇసుకను స్వాధీనం చేసుకోవడం బాధాకరం : సిపిఎం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలోని మద్దూరు గ్రామంలో పేదలు నిల్వ చేసిన ఇసుకను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటంపై కంకిపాడు మండల సిపిఎం నాయకులు ఖండించారు. మద్దూరు గ్రామంలో గత ప్రభుత్వం హయాంలో వేసవికాలంలో ఇసుకను పేద కుటుంబాలు ఎడ్ల బళ్ళ ద్వారా తోలుకుని నిల్వ వుంచుకున్నారన్నారు. వీరంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారనీ, మద్దూరు నదీపరివాహ ప్రాంతం కావటంతో ఇసుకను ఎడ్ల బండ్ల ద్వారా తోలుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. నిల్వ ఉంచిన ఇసుకను కూటమి ప్రభుత్వం వైస్సార్ తడిగడప మున్సిపల్ పనులకు కేటాయిస్తూ సర్క్యులర్ జారీ చేసి ఇసుకను లారీల ద్వారా తోలివేయటం బాధాకరం అని నాయకులు అన్నారు. ప్రభుత్వం అలోచించి వారి కష్టాన్ని గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు.

తాడిగడప మున్సిపాల్టీ అభివృద్ధి పనులకు ఇసుక : కలెక్టర్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో స్వాధీనం చేసుకున్న ఇసుకను తాడిగడప మున్సిపాల్టీ అభివృద్ధి పనులకు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ఉత్తర్వులు ఇచ్చారు. 1,238 క్యూబిక్ మీటర్లు 1857 మెట్రిక్ టన్నుల ఇసుకును మున్సిపాల్టీకి కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. ఈ కేటాయింపులకు సంబంధించి జిల్లా స్థాయి శాండ్ కమిటీ (డిఎల్ఎస్‌సి) నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను సహించమని హెచ్చరించారు. ఒక వ్యక్తి సహేతుక అవసరానికి మించి నిల్వ చేసిన, బ్లాక్ మార్కెట్ ద్వారా విక్రయించబడిన ఇసుకను అధికారులు స్వాధీనం చేసుకుంటారని, అక్రమాలకు పాల్పడిన వ్యక్తులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 2 లక్షల వరకు జరిమానా విధిస్తామని పేర్కొన్నారు.



బంటుమిల్లి మండలంలో...

పలుచోట్ల అన్న సమారాధనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నడకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి గుడి దగ్గర శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. అన్న సమారాధన కార్యక్రమానికి మురాల మన్మథరావు 50వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. పురిటిగడ్డ ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు, నడకుదురు మాజీ సర్పంచ్ మాతంగి వేణు, తెలుగుయువత నాయకుడు మోర్ల శివ, నాదెళ్లవారిపాలెం పార్టీ నాయకులు మేడేపల్లి వెంకటేశ్వరరావు, మేడేపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో జానకిరాంపురం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద దేవీ నవరాత్రులు పురస్కరించుకుని అన్న సమారాధన కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ నెంబర్లు గౌరిశెట్టి నాగరాజు, అర్జ శంకర్, సుంకర నాగరాజు, నాగిశెట్టి రాము, సమ్మిట అజయ్, మారిబొయిన నాగరాజు పాల్గొన్నారు.



చల్లపల్లి మండలంలో...

ప్రభుత్వాసుపత్రి గోడ నిర్మాణానికి నిధులు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ప్రభుత్వాసుపత్రి భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చొరవతో 54 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ప్రభుత్వాసుపత్రి మాజీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎంపిఎంఐడిసికి చెందిన డిఇ సత్యనారాయణ, గుత్తేదారు సంస్థ లక్ష్మి మేఘన కనస్ట్రక్షన్స్ అధినేత అంజిరెడ్డిలు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణాన్ని సందర్శించారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో కలవపూడి గ్రామానికి చెందిన నవకష్ణచౌదరి త్రిపురనే నాగరాణి దంపతులమొఖసా పుట్టినరోజు సందర్భంగా 100 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, వైపిసి ప్రసాద్ ఎస్ పరంధామయ్య సిహెచ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక వినతిపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సామూహిక వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు, జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా విజయవాడ రాణిగారితోట సిఐటియు కార్యాలయంలో ఎమ్మెల్యేలకు సామూహిక వినతిపత్రం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు, వెంకటేశ్వరరావు మాట్లాడారు. అన్ని పట్టణ, మండలాల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తీవ్రతరం అవుతున్న పరిస్థితుల్లో ఎంఎల్‌ఎలకు సామూహిక వినతిపత్రం ఇవ్వాలని, ఇసుక కార్మికులకు ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలని, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమం బోర్డు అమలు చేయాలని, వరదల్లో నష్టపోయిన భవన నిర్మాణ కార్మికుల్ని నష్టపరిహారం మిషనరీస్ మునిగిపోయి నష్టపోయిన కార్మికులకు సబ్సిడీ ద్వారా మిషనరీస్ ఇవ్వాలని కోరారు. సిఐటియు రాష్ట్ర పిలుపులో భాగంగా కార్మికులందరూ ఐకమత్యంగా ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అసంఘటిత నిర్మాణ కార్మికులకు వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయటం లేదని, వలస కార్మికులు భద్రత లేకుండా జీవిస్తున్నారని ఈ రాష్ట్రంలో లక్షలాదిమంది వలస కార్మికులు ఉపాధి భద్రత కరువై బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికులకు కార్మిక చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా భవన నిర్మాణ కార్మికులు సీలింగ్ వర్కర్స్ మార్బుల్ వర్కర్స్ నాయకులు విజయవాడ తూర్పు సిటీ నాయకులు విబి.రాజు, మార్బుల్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు ఖదీర్, బాబు, అలీ తదితర కార్మికులు పాల్గొన్నారు.

అరుణాచలంకు ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ బస్టాండ్ నుండి అరుణాచలం బస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్‌టిసి ఆర్‌ఎం ఎం.వై.దానం తెలిపారు. ఈ బస్సు ఈనెల 15న రాత్రి 9 గంటలకు బస్టాండ్ నుండి బయలుదేరి 16వ తేదీ ఉదయం శ్రీకాళహస్తిలో దర్శనం చేసుకుని మధ్యాహ్నం కాణిపాకంలో దర్శనం ఉంటుందన్నారు. సాయంత్రం గోల్డెన్ టెంపుల్ చేరుకుని దర్శనం తరువాత అదే రోజు రాత్రి బయలుదేరి 17వ తేదీ ఉదయం అరుణాచలం చేరుతుందని తెలిపారు. గిరి ప్రదక్షిణ, దర్శనం అనంతరం అదేరోజు సాయంత్రం బయలుదేరి 18న ఉదయం ఉదయం 5 గంటలకు విజయవాడ చేరుకుంటుందన్నారు. ఈ యాత్రకు రానుపోను రూ.2,500 రుసుము నిర్ణయించినట్లు తెలిపారు. బయట ఖర్చులు ఎవరికి వారే చూస్కోవాలని అన్నారు. 95266 సర్వీస్ నెంబర్‌లో ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8074298487, 7382898942 నెంబర్లకు సంప్రదించొచ్చని తెలిపారు.

అమెజాన్ ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భాగస్వామి శ్రేయస్సు కోసం తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, అమెజాన్ ఇండియా డయల్ 4242 సహకారంతో డెలివరీ భాగస్వామి కోసం అంబులెన్స్ సేవలను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ప్రభు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రయత్నం సురక్షత చర్యలను మెరుగుపరచడంతో పాటు, డెలివరీ అసోసియేట్‌ల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తుంది. అన్నారు .అదనంగా, అమెజాన్ డెలివరీ సర్వీస్ పార్టనర్, వారి డెలివరీ అసోసియేట్‌లు, ఐ హావ్ స్పేస్, ఫ్లెక్స్ కార్యక్రమాలలో 50 వేల మంది భాగస్వాములకు ప్రయోజనాన్ని చేకూర్చే ఆరు నెలల సమగ్ర ఆరోగ్య క్యాంపెయిన్‌ను రూపొందించింది అన్నారు.. డెలివరీ భాగస్వాములకు నేత్ర, దంత పరీక్షలతో సహా వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలను అందించడంతోపాటు, కొనసాగుతున్న వారి సమగ్ర ఆరోగ్యం, మహిళా డెలివరీ భాగస్వాములకు ప్రసూతి కవర్‌తో సహా ప్రమాదవశాత్తు కవరేజీ గురించి అవగాహన కల్పించడం ఈ క్యాంపెయిన్ లక్ష్యం.అని తెలిపారు. డెలివరీ భాగస్వాములకు సురక్షితమైన, సహాయక వాతావరణాన్ని పెంపొందించడంలో అమెజాన్ అంకితభావాన్ని ఈ బలమైన ప్రయత్నాలు చాటి చెబుతున్నాయన్నారు.

త్వరలో అమరావతికి స్పోర్ట్స్ సిటీ

ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తు గురించి ఏ మాత్రం ఆలోచించలేదు. రాష్ట్రంలోని స్టేడియాలను నిరుపయోగంగా మార్చేసింది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 175 నియోజకవర్గాల్లో శాప్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మారుమూల పల్లెలో వున్న నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రికెట్, బ్యాడ్మింటాన్, వాలీబాల్, కబాడీ లాంటి అన్ని క్రీడలకి సంబంధించి టోర్నమెంట్స్ నిర్వహించబోతున్నామని విజయవాడ ఎసిఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ టోర్నమెంట్స్ డిసెంబర్ 1వ తేదీ నుంచి జనవరి 15 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. విజయవాడలో చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో యోనెక్స్ సన్ రైజ్ నాగబాబు మెమోరియల్ నిర్వహించిన ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ -2024 విజేతలకు బహుమతి ప్రదానం చేసేందుకు ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా శాప్ చైర్మన్ రవినాయుడుతో కలిసి పాల్గొన్నారు. అండర్ -17 బాయ్స్ డబుల్ ఫైనల్స్ ఆడే క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం మ్యాచ్ ఆసక్తి తిలకించారు. ఈ మ్యాచ్‌లో గెలిచిన బాల ప్రణయ్ ప్రగడ, ప్రణీత్ సోమానికి విన్నర్ కప్ అందించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఒకవైపు దసరా మహోత్సవాలు మరోవైపు ఈ బ్యాడ్మింటన్ సంబరాలు జరగటం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున కృషి జరుగుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో హైదరాబాద్‌లో తొమ్మిది స్టేడియాలు నిర్మించి క్రీడాభివృద్ధి చేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం క్రీడాంధ్ర ప్రదేశ్‌గా మారనుందన్నారు. 2027లో రాష్ట్రానికి నేషనల్ గేమ్స్ రానున్నాయన్నారు. త్వరలో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతుందని తెలిపారు. ఇక ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ తరుపున అన్ని క్రీడాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వున్నామని స్పష్టం చేశారు. ఇండియా క్రికెట్ టీమ్‌లో బాగా రాణించిన నితీష్ రెడ్డిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్‌తో ఉన్న క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ, విజయనగరం, అనంతపురం ప్రాంతాల్లో మెన్స్‌కి, గుంటూరులో లేడీస్ క్రికెట్ అకాడమిలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంగళగిరి క్రికెట్ స్టేడియంలో అన్ని క్రీడలకు సంబంధించి త్వరలో స్పోర్ట్స్ సెంటర్ నిర్మించబోతున్నట్లు ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ అంకం చౌదరి, శాప్ బ్యాడ్మింటన్ కోచ్ కె.భాస్కర్, టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, నరసింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

టిటిడి తరపున దుర్గమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఏడుకొండలపై కొలువై ఉన్న దేవ దేవుడు కలియుగ దైవం పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున శుక్రవారం కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. సహాయ కార్య నిర్వహణ అధికారి బి. దొరస్వామి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు తోడుకొని వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, సిబ్బందికి ఇంద్రకీలాద్రి కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామారావు, ఉప కార్యనిర్వహణాధికారి రత్నరాజు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శాస్త్రి స్వాగతం పలికారు. వేద పండితులు మేళ తాళాలతో సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. అంతరాలయంలో మహిషాసుర మర్దని అలంకారంలో కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈఓ రామారావు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. కళాబాయి, బిఎస్ ప్రియదర్శిని, బి. భరత్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గా శరన్నవరాత్రులు తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి (మహర్నవమి) అలంకత దుర్గమ్మ అమ్మవారిని శనివారం శాసనమండలి సభ్యులు హరిప్రసాద్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. క్యూ లైన్లలో కూడా గందరగోళం తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. దుర్గగుడికి విచ్చేసిన ఎంఎల్‌సి హరిప్రసాద్‌ను కలిసిన వారిలో జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, జనసేన పార్టీ విజయవాడ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, రాజేశ్వరి, తిరుపతిఅనూష, సాయిశరత్ ఉన్నారు.



దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం



దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

రెడ్‌క్లాత్ తొలగింపు పరిశీలన



విజయవాడ : దసరా నవరాత్రుల ఉత్సవాల ఏర్పాట్లను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. సీతమ్మ పాదాలు దగ్గర ఉన్న కన్వీయర్ బెల్ట్ ద్వారా తీస్తున్న రెడ్ క్లాత్‌ని పరిశీలించారు. రెడ్ క్లాత్ ఘాట్లపైన ఎక్కడా ఉండకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని అక్కడున్న సిబ్బందిని ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, తాగునీరు అందించడంలో ఎటువంటి లోపం లేకుండా క్యూలైన్ల వద్దనే అందిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వైయస్ఆర్, జక్కంపూడి కాలనీలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాళ్ల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



నారా లోకేష్‌ను కలిసిన బుద్ధా వెంకన్న

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్, గ్రామీణ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్‌ని ఉండవెల్లి నివాసంలో శనివారం ఉత్తరాంధ్ర ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు.

కుంకుమ పువ్వు సాగు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కొత్తరకం పంటలను సాగు చేయాలి. వాతావరణానికి అనుకూలమైన కొత్తరకం పంటలను మన ప్రాంతంలో కూడా సాగయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సూచించారు. మండలంలోని బలుసుపాడు గ్రామానికి చెందిన నిమ్మగడ్డ రవీంద్రబాబు అనే రైతు చేపట్టిన కుంకుమపువ్వు సాగును ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్ కి సాగే ఈ కుంకుమపువ్వు సాగు జూన్ నుంచి డిసెంబర్ వరకు పువ్వు వస్తుందని ఆయన తెలిపారు. కాశ్మీర్ లో ఉన్న వాతావరణానికి జగ్గయ్యపేట ప్రాంతంలోని వాతావరణానికి సెట్ అయ్యే విధంగా ఆర్టిఫిషియల్ వాతావరణం ఏర్పాటు చేసి ఈ సాగు చేస్తున్నట్టు రైతు వివరించారు. ఖర్చుతో కూడుకున్న కుంకుమపువ్వు దుంపలను కాశ్మీర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకమైన ట్రైన్లలో ఈ సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ కల్లా ఈ పువ్వులు రావచ్చని రైతు తెలిపారు.

485 మద్యం దరఖాస్తులు

ప్రజాశక్తి - మైలవరం : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మైలవరం సర్కిల్ పరిధిలోని 10 మద్యం దుకాణాలకు మొత్తం 485 దరఖాస్తులు వచ్చినట్లు మైలవరం ప్రొహిబిషన్ సిఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మైలవరంలో 4 షాపులకు 260, జి.కొండూరులో 4 షాపులకు 154, రెడ్డిగూడెంలో 2 షాపులకు 71 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ నెల 14న ఉదయం 8 గంటలకు విజయవాడలోని ఎన్ఎసి కళ్యాణ మండపం గురునానక్ నగర్‌లో లాటరీ తీయనున్నట్లు తెలిపారు.

నేడు జీ తెలుగు కుటుంబం అవార్డ్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిరంతరం విజ్ఞానం, వినోదం అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 12న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ప్రదానోత్సవం కార్యక్రమం జరుగుతుందని ఛానల్ రీజనల్ ఇన్‌ఛార్జి రవికుమార్. కె.తెలిపారు. ఈ సందర్భంగా ఛానల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ఛానల్‌లో ప్రసారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వినోద సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని అన్నారు. ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవంలో సినీ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

కొనలేం...తినలేం..

● ఈ ధరలతో పండగెలా.. ● నియంత్రణకు అధికారుల చర్యలు శూన్యం

ప్రజాశక్తి- గన్నవరం : దసరా పండుగ సమయంలో నిత్యవసర వస్తువుల ధరలు మరింత పెరిగాయి. గత నెల కంటే 12 శాతం పెరుగుదల ఉందని వినియోగదారులు చెబుతున్నారు. ప్రభుత్వాలు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. సామాన్యులు అల్లాడిపోతున్నారు. మధ్యతరగతి ప్రజలు సైతం ధరల దెబ్బకు ఇబ్బందులు పడుతున్నారు. గన్నవరం మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరల దోపిడీ సాగుతోందని వినియోగదారులు విమర్శిస్తున్నారు. విజయవాడలో లేని రేట్లు ఇక్కడ ఉంటున్నాయని అంటున్నారు. వ్యాపారుల తీరు వల్ల ధరలు విపరీతంగా పెరిగాయనే మాట వినిపిస్తోంది. రైతు బజార్లో రేట్లు, గన్నవరంలో రేట్లు విని జనాలు పరేషాన్కు గురవుతున్నారు. కొన్ని సరుకుల రేట్లు వింటే కంగు తినాల్సిందే. ధరల నియంత్రణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం దుకాణాలపై దా



డులు చేసి రేట్లు పరిశీలించిన పరిస్థితి లేదు. ఇలాగైతే కష్టమని మహిళలు అంటున్నారు. మంచి నూనెలు, పప్పులు, సబ్బులు, ఇతర సరకుల ధరలు విపరీతంగా పెంచేశారు. గత నెలరోజుల్లో ధరలు రోజూ పెరుగుతూనే ఉన్నాయి. పెట్రోల్ ధరలు పెరిగినప్పుడల్లా సరకుల ధరలు పెంచు తున్నారని చెబుతున్నారు. గన్నవరంలో మాత్రం వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచి జ నాలను దోపిడీ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. కోడిగుడ్డ రూ.6, కంది పప్పు కిలో రూ.120, మంచినూనె రూ.180, పామాయిల్ రూ.125, బియ్యం రూ.55 ధరలు ఉన్నాయి.

ఇలాగైతే చాలా కష్టం : లక్ష్మి,గన్నవరం

ఇలాగైతే చాలా కష్టం. ఇక్కడ సరకుల ధర లు కూడా బాగా వసూలు చే స్తున్నారు. ఈవిధమైన దోపిడీ ఎక్కడా ఉండదు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియడం లేదు. దాడులు చేయకుంటే సామాన్యుల జీవనం చాలా కష్టమమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

ఈ దోపిడీపై చర్యలు తీసుకోవాలి : రాజు,గన్నవరం

గన్నవరంలో ధరల దోపిడికి అంతం ఎప్పుడో తెలియడం లేదు. పామాయిల్ కిలో రూ.140కి ఎరగడంతో కూర వండలేని పరిస్థితి వ చ్చింది. మిగిలిన సరకుల ధరలు దిగ డం లేదు. ఈ ధ రలతో పేదలకు మరింత ఇబ్బంది అవుతుంది. సామాన్యులకు అన్నీ కష్టాలే అవు తున్నాయి. అ ధికారులు వరుసగా దాడులు నిర్వహించి బోర్డులు పెట్టించాలి.

రవికుమార్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి ఎస్ రవికుమార్ డాక్టరేట్ పట్టా పొందారు. క్లౌడ్ ఇంటిలిజెన్స్ డెవలప్మెంట్ పై చేసిన పరిశోధనకుగాను కృష్ణా విశ్వ విద్యాలయంలో పి హెచ్‌డి సాధించారు. జెఎన్‌టీయూ ప్రొఫెసర్ కె చంద్రశేఖర్ అయ్య పర్యవేక్షణలో, ఆచార్య వై కె సుండరకృష్ణ సహ పర్యవేక్షణలో అనంతపురం జిల్లాకు చెందిన రవికుమార్ డాక్టరేట్ పట్టా పొందారు.



విద్యార్థినికి అవార్డు అందిస్తున్న దృశ్యం

'సాయి'కి బాలికల ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లాస్థాయిలో చదువుతోపాటు వివిధ రంగాలైన క్రీడలు, డ్రాయింగ్ తదితర అంశాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాలికల ప్రతిభ అవార్డు గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మానికొండ సాయి సత్య చిన్మయి కు వచ్చింది. అక్టోబర్ 11వ తేదీ అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రతిభా పురస్కారాల్లో భాగంగా ఈ అవార్డు ఇచ్చారు. 2023 వ సంవత్సరంలో క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గోల్డెన్ సిల్వర్ పథకాలు సాధించిన నందుకు, చదువులోనూ క్రీడల్లోనూ రాణిస్తున్నందుకు ఈ అవార్డు ఇచ్చారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ, గన్నవరం సిడిపిఓ వెంకటలక్ష్మి, చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన సిడిపిఓలు విద్యార్థులు పాల్గొన్నారు

డిఎస్‌సిలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 5050 మంది ఎస్‌సి., ఎస్‌టి అభ్యర్ధులకు ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల నిమిత్తం ఉచిత డిఎస్సీ శిక్షణకుగాను జ్ఞానభూమి వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ, డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్ తెలిపారు .ఈ డిఎస్సీ శిక్షణను తీసుకొనుటకు అర్హత కలిగిన ఎస్.సి,ఎస్.టి అభ్యర్ధులు ఈ నెల 12 నుండి ది 21 తేదీలోపు జ్ఞానభూమి వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్ధులందరికీ ఈ నెల 27వ తేదిన స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష నిర్వహిస్తామని,దీనిలో అర్హులైన అభ్యర్ధులను మెరిట్ లిస్ట్ ప్రకారం డిఎస్సీ శిక్షణ తీసుకొనుటకు ఎంపిక చేస్తామన్నారు. మరిన్ని వివరాల కొరకు http://jnanabhumi.ao.gov.in సైట్ ను సందర్శించాలన్నారు.



రోటరీ క్లబ్ అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కేసరపల్లిలో భవానీలకు అన్నదానం నిర్వహించారు. జాతీయ రహదారిపై దూర ప్రాంతాల నుంచి నడచి వెళుతున్న భవానీలకు భోజనం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భవానీలు ఆహారం తీసుకుంటున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు టిఎస్‌ఆర్కే ప్రసాద్, కార్యదర్శి గొట్టం రవి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

రైతులకు బోనస్ పంపిణీ



బోనస్ పంపిణీ చేస్తున్న నరేంద్ర

ప్రజాశక్తి- గన్నవరం : పాడి రైతుల సంక్షేమానికి కషి చేస్తున్నట్లు పాల సొసైటీ అధ్యక్షులు గొంది నరేంద్ర చెప్పారు. మండలంలోని దావాజిగూడెం పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయక సహకార సంఘంలో శుక్రవారం పాడి రైతులకు రూ. 4.70 లక్షల బోనస్ ను పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు గొంది నరేంద్ర, విజయ డెయిరీ క్లస్టర్ మేనేజర్ కె. వెంకటేశ్వరరావు చేతుల మీదుగా 142 మంది పాడి రైతులకు బోనస్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరారవు మాట్లాడుతూ పాడి రైతులకు విజయ డెయిరీతో పాటు పాల సొసైటీలు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ సొసైటీ 2023-24 ఏడాదికిగాను రూ.8.40 లక్షలు నికర లాభం సాధించిందన్నారు. లాభాల నుండి లీటరుకు రూ. 4.21 చొప్పున బోనస్ రూపంలో పాడి రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతుల ఆర్థిక ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని పాల ఉత్పత్తులను పెంపొందించాలని కోరారు. అనంతరం అత్యధికంగా గేదె, ఆవు పాలు సరఫరా చేసిన నలుగురు రైతులకు వెండి నాణెలు, మరో 100 మందికి వెట్ గ్రైండర్లను బహుమతిగా అందజేశారు. రూట్ సూపర్వైజర్ షేక్ యాసిన్, పలువురు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

21,22 తేదీల్లో జాతీయ సదస్సు జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల రైతు సంఘం సమావేశం బంటుమిల్లిలో గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో మలిశెట్టి శివరాం ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో చనిపోయిన నాయకులకు, వరద భీభత్సంలో చనిపోయిన మృతులకు రెండు నిముషాల సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 21, 22 తేదీల్లో ఎంబీబీకే భవన్ విజయవాడలో వ్యవసాయ రంగ సమస్యల మీద జాతీయ సదస్సు జరు గుతుందన్నారు. ఈ సదస్సులను రైతులు విజయవంతం చేయాలన్నారు. అలాగే పలు తీర్మానాలను ఆమోదించారు. వరదలతో నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని, ఈ సంవత్సరం రబీ పంటకు బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వా వరి సాగుకు అనుమతి ఇవ్వాలని, అలాగే నాణ్యమైన వరి విత్తనాలు పూర్తి సబ్సిడీతో రైతులు, కౌలు రైతులకు ఇవ్వాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతుసంఘ కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్ రావు కి జి.వీరబాబు గౌరిశెట్టి నారాయణరావు, జి బాబురావు ,సుంకర వెంకన్న తదితరులు పాల్గొన్నారు



అధికారులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో కొండలరావు

కొండలమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో ఉన్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం మహా నవమి మహాపర్వదినం సందర్భంగా కొండలమ్మ అమ్మ వారు శ్రీ మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం శ్రీ అమ్మవారికి సహస్రకుంకు మార్చన సమస్త నరఘోష నివారణకు శత్రు ఘోష నివారణకు ప్రత్యాంగిర, బగళ హవనములు జరిగాయి. మచిలీపట్నం జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖర్ దంపతులు, గుడ్లవల్లేరు ఇన్చార్జి తాసిల్దార్ లోకరాజు శ్రీ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. లకు కోలాట కార్యక్రమం, మద్యాహ్నం శ్రీ శివ కేశవ భజన బందం తారకటూరు వారిచే భజనా కార్యక్రమం, శ్రీ గీతా భక్తి సమాజం యండ కుదురు వారిచే భజనా కార్యక్రమం రాత్రి జై శ్రీ వల్లీ కళ్యాణం, పౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఉత్సవ కమిటీ సభ్యులు , యాత్రికులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో కియా షోరూమ్‌కు లోకేష్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తాడేపల్లిలో కియా సేల్స్ అండ్ సర్వీస్ షో రూమ్‌ను శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థ సారథి, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎల్ఎలు కామినేని శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట్రావు , గద్దె రామ్మోహన్, కియా ఇండియా సౌత్ రీజనల్ మేనేజర్ జాంగో రియూ, కియా షో రూమ్ ఎమ్‌డి రావెళ్ల సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో రాష్ట్రంలో వ్యాపారం చేయడానికి పెద్ద సంఖ్యలో వ్యాపారులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులకు, వ్యాపార సంస్థలకు అండగా ఉంటుందని లోకేష్ అన్నారు.



నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - మైలవరం : ఇటీవల వచ్చిన వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి వెంటనే నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నీట మునిగిన పంటల నమోదులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అసలైన లబ్ధిదారులకు ఎన్యుమరేషన్ అందలేదని, పలు గ్రామాల్లో పెసర, మినుము పంటలు పూర్తిగా తడిసి కుళ్ళిపోయిన అధికారులు నమోదు చేయడంలో మీనమేషాలు లెక్కించడంతో బాధిత రైతు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ఇటీవల జరిగిన మండల మహాసభలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలైన చంద్రగూడెం గ్రామంలో మల్లెమార్కెట్ ఏర్పాటు, నీటి నిల్వలు పెంచుకునేందుకు మరుసుమల్లి, గణపవరం, పంగిడి చెరువులను రిజర్వాయర్లుగా చేయాలని, ఫారెస్ట్ భూములను సాగుచేస్తున్న సాగుదారులకు ఎఫ్ఆర్ చట్టం కింద పట్టాలు ఇవ్వాలని, బుడమేరు ముంపు నివారణకు వేసిన మూడు కమిటీల సూచనలు వెంటనే అమలు చేయాలని, గంజాయి రవాణాను అరికట్టాలని మహాసభ తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావురి రమేష్ బాబు, సంధి పాము ఇసాక్, రావుల సుబ్బారావు ఉన్నారు.

రేపు విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో ఈ నెల 13న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ముగింపు సంద ర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి కె.పద్మావతి తెలిపారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, కథలు చెప్పడం, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు నిర్వహిఇస్తామని, ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నా రు. ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు పోటీలలో పాల్గొనాలని పద్మావతి కోరారు.

పలు దేవాలయాల్లో ఉత్సవాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు దేవాలయాల్లో , కూడల్లలో ఏర్పాటుచేసిన దేవతా విగ్రహాలను శుక్రవారం మహిషాశురమర్దిని దేవిగా అలంకరించారు. స్తానిక శివాలయం, శివసాయిక్షేత్రం, మహాలక్ష్మిదేవాలయం, స్తానిక హనుమాన్ పేట, వసంతకాలనీ, పశువుల ఆసుపత్రి రోడ్ లో ఏర్పాటు చేసిన విగ్రహాలను అలంకరించి పూజలు నిర్వహించారు. హనుమాన్ పేటలో అన్నదానం చేశారు. రాత్రి వేల బతుకమ్మ ఆటలు నిర్వహించారు.



వైసిపి రాష్ట్రకార్యదర్శిగా రాజగోపాల్ (చిన్న)

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇంటూరి రాజగోపాల్ (చిన్నా)ను నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు మంజూరు అయ్యాయి. పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇంటూరి రాజగోపాల్ ను కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను ఇచ్చారు.







కొబ్బరిచిప్పపై గీసిన చిత్ర (పక్కన) చంద్రశేఖర్

కొబ్బరి చిప్పపై అమ్మవారి చిత్రం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: దసరా పండుగను పురస్కరించుకొని శు క్రవారం పట్టణానికి చెందిన చిత్రకారుడు అల్లి చంద్రశేఖర్ కొబ్బరి చిప్ప పై అమ్మవారి చిత్రాన్ని మార్కర్ పెన్నుతో అత్యంత సుంద రంగా చిత్రీకరించారు.

విష్ణు ఆధ్వర్యాన వేదసభ

ప్రజాశక్తి - విజయవాడ :

వేదాలు భారతీయ సంస్కతికి ప్రతిబింబాలు అని.. మన పూర్వీకులు అందించిన వేదాల్లో అనంతమైన విజ్ఞానం దాగి ఉందని వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు అన్నారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మల్లాది వేంకట సుబ్బారావు - బాలత్రిపుర సుందరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లబ్బీపేటలోని తన స్వగహంలో శుక్రవారం వేద సభ నిర్వహించారు. నవరాత్రులలో మహర్నవమికి ఎంతో విశిష్టత ఉందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు తెలిపారు. గత 40 ఏళ్లుగా ఇదేరోజున అమ్మవారి ఉపాసకులు బాలా త్రిపుర సుందరమ్మ ఆధ్వర్యంలో వేద సభ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భౌతికంగా ఆమె మన మధ్య లేకపోయినప్పటికీ ట్రస్ట్ ద్వారా బాలా త్రిపుర సుందరమ్మ ఆలోచనలను ముందుకు తీసుకువెళు న్నామన్నారు. భారతదేశంలో వేల సంవత్సరాల నుండి వేద విజ్ఞానం పరిఢవిల్లుతోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాది రాజేంద్ర, మల్లాది శ్రీనివాస్, శర్వాణి మూర్తి, మల్లెం శ్రీను, యల్లాప్రగడ సుధీర్, వేద పండితులు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ ఘనపాఠి, దుర్భాకుల గురునాథ ఘనపాఠి, తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మను మాజీ ప్రభుత్వవిప్, జనసేన నాయకులు సామినేని ఉదయభాను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బండిపాలెం గ్రామంలో ఆంజనేయస్వామి గుడి వద్ద గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు.

దసరా ఉత్సవాల్లో పోలీసుల బందోబస్తు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని వివిధ గ్రామాల్లో విజయదశమి సందర్భంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో బతుకమ్మలు ఏర్పాటు చేయడం రానున్న వారి తరాలకు తోడ్పాటుగా ఉండేలా రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్నారు. మండలంలో చెన్నారావుపాలెం, నరసింహారావు పాలెం మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పేట ఆర్‌టిసి డిపో అభివృద్ధికి వినతి



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్‌టిసి డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్‌కు ఆర్‌టిసి సిబ్బంది వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు శు క్రవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1963లో ఏర్పాటుచేసిన ఎపిఎస్ఆర్‌టిసి జగ్గయ్యపేట డిపో 60 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఒకప్పుడు 125 బస్సులు, 700 మంది ఉద్యోగులతో జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలతో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లా పరిధిలోని ప్రయాణికులకు విస్తతమైన ప్రయాణ సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర విభజన అనంతరం జగ్గయ్యపేట డిపోలోని 26 సర్వీసులు రద్దవడంతో డిపో అభివృద్ధి కుంటుపడి అటు ప్రయాణికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారు. డిపో గ్యారేజి పాతబడిపోయి వర్షము వచ్చినప్పుడు మొత్తం షెడ్లు అన్నీ కురిసి బస్సులు రిపేరు చేసే పిఐటిలో నీళ్లు నిలిచి తోడిపోస్తున్నప్పటికీ నీటి ఊట ఏర్పడి మళ్ళీ నీళ్ళు వెంటనే వస్తున్నాయన్నారు. డిపోలోని డిపోమేనేజర్ ఆఫీసు, కంప్యూటర్ సెక్షన్, సెక్యూరిటీ సెక్షన్, ఉద్యోగుల రెస్ట్ రూమ్‌కు సంబంధించిన భవనాలన్ని పాతబడిపోయి పెచ్చులు ఊడి పడిపోవుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీ సమయంలో అదనపు సర్వీసులు తిప్పలేక, శుభకార్యాలకు, వేడుకలకు బస్సులు ఏర్పాటు చేసినప్పుడు స్పేర్ బస్సులు లేక ఉన్న సర్వీసులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలకు సూపర్ లగ్జరీ బస్సులు కొత్తవి వచ్చినప్పటికీ జగ్గయ్యపేట డిపోకి కొత్త బస్సులు తీసుకోవడంలో అధికారులు సరిగా స్పందించలేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి డిపో అభివృద్ధి చేయాలని కోరారు.

815 మద్యం దుకాణాలకు టెండర్లు

ప్రజాశక్తి - తిరువూరు :

తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గంపలగూడెం, తిరువూరు నగర పంచాయతీ, రూరల్, ఏ.కొండూరు, విస్సన్నపేట మండలాల్లో మద్యం దుకాణాలకు శుక్రవా రం రాత్రి 7 గంటల సమయానికి 815 మద్యం టెండర్లు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ వర్మ తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్ ఆన్ లైన్ ద్వారా డిడిలు తీసి, కూపన్లు పొందివున్న వారి టెండర్లను రాత్రి పది గంటల వరకు కూడా తీసు కుంటామని చెప్పారు. దీని ప్రకారం 850 దరఖా స్తులు వచ్చే అవకాశం ఉండవచ్చని సిఐ చెప్పారు.

ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - మైలవరం :

డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైలవరంలో పలు షాపులలో జరుగుతున్న ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని శుక్రవారం ఒకేషనల్ కోఆర్డినేటర్ అయ్యప్ప స్వామి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతోపాటు ఐటీ రంగంలో కూడా ప్రావీణ్యం సంపాదిస్తే మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

అర్చక సభలను సంప్రదాయంగా కొనసాగిస్తాం

ఆలయ ఇఒ కెఎస్.రామారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా వేడుకల్లో భాగంగా శ్రీ మహిషాసుర మర్ధిని అవతారంలో కొలువైన అమ్మవారిని దర్శించేందుకు యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శుక్రవారం శ్రీ మల్లికార్జున స్వామి మహామండపంలోని ఆరవ అంతస్తులో అర్చక సభ వైభవోపేతంగా జరిగింది. వేదాలు, ధర్మాలు, సంప్రదాయాలు, ఆచరించడం, ప్రోత్సహించడం కొనసాగిస్తూనే ఉంటామని ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో సనాతన ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని ఆయన చెప్పారు. ఆధ్యాత్మికతకు, వేదాలకు, విజయవాడ వేదిక అవుతుందని ఇఒ ఆకాంక్షించారు. అర్చక సభలో పాల్గొన్న 175 మంది అర్చకులకు రూ. 4,500లు చొప్పున పారితోషికం అందించారు. అర్చక సభకు అధ్యక్షత వహించిన వారికి రూ.5 వేలు పారితోషికం అందించారు. ఈ సభలో ఆలయ కార్యనిర్వాహణాధికారితో పాటు ఆలయ అధికారులు, పండితులు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న అర్చకులు



2 ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - కంచికచర్ల :

మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ రోడ్డులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు స్తానిక ఎస్ఐ బి.రాజు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. మండల పరిధిలోని కృష్ణానది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.









ఆగని ఇసుక అక్రమ రవాణా

- అడ్డుకట్టవేయడంలో అధికారులు విఫలం

ప్రజాశక్తి - జి.కొండూరు : ప్రభుత్వం మారినా ఇసుక అక్రమరవాణా ఆగలేదు. ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది. దీంతో ఉచిత ఇసుక పథకం అమలు అటకెక్కింది. పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా రవాణా మాత్రం ఆగడంలేదు. ఇసుక అక్రమార్కులకు అడ్డుకట్టవేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. "అంతా మా ఇష్టం... మాకు అడ్డు చెప్పేదెవరు" అన్నట్లుగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు. ఏపార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నేతల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఎన్‌టిఆర్ జిల్లాలో భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా స్థానికుల సమాచారం మేరకు తూతూ మంత్రంగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. మైలవరం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, తిరువూరు, గంపలగూడెం, ఏ కొండూరు, విసన్నపేట మండలాలున్నాయి. ఈఏడు మండలాల్లో ఇటీవల ఇసుక అక్రమ కేసులు నమోదయ్యాయి. అయినా అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. ఒకవేళ పోలీసులు అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలనుకున్నా రాజకీయ నాయకుల నుండి వత్తిళ్లు వస్తున్నాయని చెబుతున్నారు. విజయవాడ కమిషనరేట్ పరిధికి కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం దాములూరు నుండి రాత్రి సమయాల్లో భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దాములూరు నుండి కంచికచర్ల మండలంలోని పలు గ్రామాలకు ఇసుక అక్రమంగా తరలిపోతోంది. అయినా ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అలాగే జి.కొండూరు మండలం చిననందిగామ, కుంటముక్కల నుండి భారీ మిషన్ల సాయంతో అక్రమంగా తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. రెడ్డిగూడెం మండలంలోనూ ఇటీవల కోతులువాగు, చెరువు అలుగుల నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడిచేశారు. పొక్లయినర్, ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. అయినా అక్రమ రవాణా ఆగడంలేదు. ఇప్పటికైనా ఇసుక అక్రమ తరలింపునకు అధికారులు అడ్డుకట్టవేస్తారో లేదో వేచిచూడాలి.



అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఐడియా సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఐడి యాస్ డైరెక్టర్ అవ్వారి శౌరి మాట్లాడుతూ, ఈ21 వ శతాబ్దంలో లో తల్లి, బిడ్డలు ఇద్దరు పిల్లల లెక్కల్లోకి వచ్చే పరిస్థితి అత్యంత దారుణమని, టీనేజ్ అమ్మా యిలలో ఎనిమిది శాతం తల్లులుగా, గర్భిణీలుగా ఉన్నారని ఐదవ జాతీయ కుటుంబ సర్వే పేర్కొంద న్నారు. ఎస్.ఎం.ఎస్ ట్యూషన్ పాయింట్ డైరెక్టర్ గుడి దెల పుల్లారావు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో బాలి కలు అన్ని సాధించవచ్చని , చదివే ఆడపిల్లలకు తరగని సంపదన్నారు. గర్ల్స్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ పండు వరప్రసాద్, ఈవిద్యలోక ట్రస్ట్ కోఆర్డి నేటర్ కొంగల రవిబాబు, శ్రీకాకుళం వేణు, ఐడియాస్ స్టాఫ్ కేసరి రాజేశ్వరి, భగత్ సింగ్ కాలనీ, రాజుపేట, తోకపల్లి ప్రాంతాల బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థిని ముబీనాకు సన్మానం



అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఇడుపుల పాయలో ట్రిపుల్ ఐటి చదువుతున్న తిరువూ రుకు చెందిన షేక్ ముబీనాను ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ ఎం. రాం ప్రదీప్ శు క్రవారం తిరువూరు లో ఘనంగా సన్మానించారు. ముబీనా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతిలో 561మా ర్కులు సాధించడమే గాకుండా, గత ఏడాది జిల్లా స్థా యి వ్యాసరచన పోటీల్లో రెండు సార్లు ప్రథమ స్థానం పొందటం విశేషమని అయన తెలిపారు.



విరాళం అందజేత

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండలం ఘంటసాల లో గల కోటముత్యాలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం ఘంటసాల పాలెం గ్రామానికి చెందిన వేమూరి దుర్గా శివప్రసాద్ (శివయ్య) కుమారుడు నాగభరత్ 57,500 రూపాయలు దేవాలయ ట్రస్టీ వేమూరి ప్రవీణ్‌కు శుక్రవారం అందజేశారు.

గుడివాడ అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ అభివద్ధికి అతి త్వరలో నిధులు వస్తున్నాయని వాటి ద్వారా పట్టణ అభివద్ధికి కావలసిన అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి ప్రజావేదిక కార్యాలయంలో పురపాలక సంఘ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అవి పెద్ద సమస్యలుగా మారి ప్రజలను కష్టపెడుతున్నాయన్నారు. జల్ జీవన్ అభివద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. టీడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి 221 బ్లాక్‌ల నివాసితులతో అసోసియేషన్ ఫామ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి - గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు శుక్రవారం 9వరోజు అమ్మవారి దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో శు క్రవారం అమ్మవారు శ్రీకాళికాదేవి అవతారంలో దర్శినమిచ్చారు. కార్యనిరణాధికారి గోపాల రావుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే గుడివాడలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీధైర్యలక్ష్మీదేవి అలం కరణలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, కాటూరులో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్ధనిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాటూరులో కొలుసు పోతురాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో మహిషాసుర మర్దనిగా అలంకరించగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా అన్నసమారాధనను ఆయన ప్రారంభించారు. ఉయ్యూరు శ్రీజగదాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన చేశా రు. భక్తులు పెద్దయెత్తున తరలివచ్చి పూజలుచేశారు.



ఉయ్యూరు మండలం కాటూరులో పూజలో వైవీబీ, పోతురాజు

ప్రకృతి వ్యవసాయంపై నీతి ఆయోగ్ బృందం పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ప్రకృతి వ్యవసాయ విధానాల వల్ల రసాయనాల వినియోగం తగ్గిపోతుందని, ప్రభుత్వం ఎరువులపై ఇచ్చే సబ్సిడీ భారం తగ్గితే ఆ మొత్తాన్ని రైతుల ప్రయోజనాలకోసం వినియోగించ వచ్చునని నీతి ఆయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రకృతి వ్యవసాయాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, ప్రకృతి వ్యవసాయం మరింతగా విస్తరించాలంటే ప్రకృతి వ్యవసాయ విజ్ఞానాన్ని పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చి పిల్లలకు బోధించాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ 'ఏపీసీఎన్ఎఫ్" (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి విధానాలపై అవగాహన కోసం నీతి ఆయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ నేతత్వంలో ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఈ బృందం శుక్రవారం గుంటూరు జిల్లాలోని మంగళగిరి మండలంలోని నూతక్కి, దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామాల్లో పర్యటించి, ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేస్తున్న వ్యవసాయ, ఉద్యాన పంటలను పరిశీలించారు. **ప్రజాశక్తి - దుగ్గిరాల** : మండలానికి విచ్చేసిన నీతిఆయోగ్ బృందం వ్యవసాయ విభాగం సలహాదారు డాక్టర్ రమేష్‌చంద్ ఆధ్వర్యంలో మండలంలో పర్యటించారు. రేవేంద్రపాడు గ్రామ పరిధిలో 15 మంది రైతులు కలిసి 15 ఎకరాల విస్తీర్ణంలో మూకుమ్మడిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించే వరి కాంప్యాక్ట్ బ్లాక్‌ను బృంద సభ్యులు సందర్శించారు. రైతులందరూ ఇంత పెద్ద మొత్తంలో ప్రకృతి వ్యవసాయం చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో బయో డైవర్శిటీ పద్ధతిలో అనేక రకాల పంటలు వేయడం వల్ల అనేక రకాల ప్రయోజనాలు కలుగుతున్నాయని, ముఖ్యంగా పురుగుల నియంత్రణ ఉంటుందని గమనించామన్నారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై తెలుసుకున్న అన్ని విషయాలను, రెండు రోజుల పర్యటన పరిశీలించిన అంశాలపై నివేదిక రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ఉన్న మార్కెటింగ్ సౌకర్యాలు,



వాటికి అందుతున్న ధరల గ్రహించామని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ప్రీమియం ధర చెల్లించాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు డాక్టర్ డీవీ రాయుడు, చంద్రశేఖర్, గోపీచంద్, డాక్టర్ వరప్రసాద్, రామచంద్రం, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీందర్ బాబు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి, మంగళగిరి తహశీల్దారు సుభాని, దుగ్గిరాల తహశీల్దారు సునీత, వ్యవసాయ అధికారి పి.శిరీష, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ పలుకూరి శామ్యూల్ పాల్గొన్నారు.

శ్రీ మహిషాసుర మర్ధనీ దేవి అలంకారంలో దుర్గమ్మ

తొమ్మిదో రోజుకు చేరిన శరన్నవరాత్రి ఉత్సవాలు
పెద్ద సంఖ్యలో తరలివచ్చిన యాత్రికులు
నేటితో ముగియనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు


దుర్గమ్మను దర్శించుకున్న డిజిపి, కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 3 నుండి 12 వరకూ వైభవోపేతంగా జరుగుతున్న విషయం విధితమే. ఈ నెల 12వ తేదీ విజయదశమి శనివారం చివరిరోజు కొండపై పూర్ణాహుతితో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పరిసమాప్తం అవుతాయి. ఈ నేపథ్యంలో ఆశ్వయుజశుద్ధ అష్టమి/నవమి తొమ్మిదో రోజు శుక్రవారం శ్రీ మహిషాసుర మర్ధనీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. దసరా పండుగ విజయదశమి ఒక్కరోజుకు చేరుకోవటంతో యాత్రికులు కుటుంబాలతో సహా తరలివచ్చి దర్శించుకుంటున్నారు. వేకువ జాము 3 గంటల నుండే ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. పాతబస్తీ కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి వద్ద నుండి ప్రారంభమైన సర్వదర్శనం క్యూ మార్గ్లోనికి యాత్రికులు బారులు తీరారు. సుమారు రెండున్నర గంటలు క్యూమార్గం ద్వారా యాత్రికులు కొండపైకి చేరుకొని మహిషాసుర మర్ధని దేవి అలంకారంతో ఉన్న దుర్గమ్మను దర్శించుకుని తరించారు. అనంతరం కనకదుర్గ నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రూ.500లు టికెట్లు కొనుగోలు చేసిన యాత్రికులను దర్శించుకునేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నట్లు చెబుతున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి 10 గంటల వరకు విఐపి బ్రేక్ దర్శనాలు ఉండటంతో పలువురు విఐపిలు అమ్మవారిని దర్శించుకోవటానికి అమ్మవారి రాజగోపురం వద్ద వేచి ఉండటం కనిపించింది. కుంకుమార్చన ప్రత్యేక పూజలు సుమారు 150 మంది దంపతులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రామారావు నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులకు స్వాగతం పలికారు. రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సతీసమేతంగా శుక్రవారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. సినీ నటి అనన్య నాగళ్ళ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి పై రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు మంచి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దుర్గమ్మ దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఈఓ రామారావు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, అమ్మవారి ప్రసాదం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, డిజిపి ద్వారకా తిరుమలరావు, సినీనటుడు, నిర్మాత కె.అశోక్ కుమార్, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సజన ఎక్కడకక్కడే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రూ. 300 లు టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు సుమారు గంటన్నరలో అమ్మవారిని దర్శనం చేసుకొని బయటకు వస్తున్నారు. కార్పొరేషన్, పున్నమి ఘాట్, మోడల్ గెస్ట్ వారి వాహనాలను పార్కింగ్ చేసి కొండపైకి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వీఐపీలు కచ్చితంగా సమయపాలన పాటించాలని కలెక్టర్ సృజన విజ్ఞప్తి చేశారు. ఈ రోజు మహిషాసుర మర్ధనీ దేవి అలంకారంలో దుర్గమ్మను సుమారు 70 వేలమంది యాత్రికులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు.

నేడు శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా దుర్గమ్మ

శరన్నవరాత్రి మహోత్సవాలలో పదో రోజు ఆశ్వయుజ శుద్ధ నవమి/ దశమి శనివారం శ్రీ కనకదుర్గమ్మ వారు శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా దర్గమ్మ దర్శనమివ్వనున్నారు. చెరుకుగడను వామహస్తముతో ధరించి, దక్షిణ హస్తముతో అభయాన్ని ప్రసాదిస్తూ, సకల శుభాలు, విజయాలు శ్రీ అమ్మవారి దివ్య దర్శనం ద్వారా మనకు లభిస్తాయని ప్రతీతి.

చిట్టినగర్ మహాలక్ష్మి దేవస్థానంలో...

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధని దేవి అలంకారంతో యాత్రికులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసిరెడ్డి సుభాష్ , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎపి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్‌పి.సిసోడియా తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ పాలక కమిటీ వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనానంతరం శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. మహార్నవమి సందర్భంగా పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా సందర్భంగా ప్రతి నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానంలో దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు యాత్రికుల నుండి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసు, బెవర సాయి సుధాకర్, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, తొత్తడి భరత్ కుమార్, పోతిన సాంబశివరావు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు









ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.